తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | బుధవారం 13-03-2024 | పేజీల్-12

# కేన్స్ సెమికాన్ సంస్థ తరలకుండా చూడాలి

## పరిశ్రమలు తరలిపోవడం బాధాకరం: కేటీఆర్

హైదరాబాద్,మార్చి12: గత పది సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకువచ్చేందుకు చేసిన కృషి నిష్ఫలమవుతుందని మాజీ మంత్రి కెటి రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. సెమి కండక్టర్ రంగంలో అత్యంత కీలకమైన పెట్టుబడిగా భావిస్తున్న కేన్స్ సెమికాన్ సంస్థ తెలంగాణ నుంచి గుజరాత్ కి తరలిపోతున్నట్లు వచ్చిన వార్తలు పై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కంపెనీ గతంలో కర్ణాటక రాష్ట్రానికి వెళ్లేందుకు సిద్ధమైనప్పుడు

మిగతా 2లో..



# పకడ్బందీగా పదోతరగతి పరీక్షలు

## లీకేజీలకు ఆస్కారం లేకుండా కఠిన చర్యలు

## అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు

## నో సెల్‌ఫోన్ జోన్‌గా పరీక్షా కేంద్రాలు

## చర్యలకు ఉపక్రమించిన అధికారులు

హైదరాబాద్,మార్చి12: పదో తరగతి పరీక్షల నిర్వహణ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్‌గా ఉన్నారు. గతంలో అక్రమాలు జరిగిన నేపథ్యంలో పక్కాగా పరీక్షల నౌఇర్వహణకు ఆదేశాలు ఇచ్చారు. ఈ క్రమంలోనే ఈసారి కఠిన ఆంక్షలతో పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నారు పరీక్షా కేంద్రాలవద్ద నో సెల్ ఫోన్ జోన్స్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష జరిగేంత వరకూ అవసరమైతే జామర్లతో సిగ్నల్స్ ఆఫ్ చేయించే యోచనలో అధికారులు ఉన్నారు. విద్యార్థులు, ఇన్విజిలేటర్లు, స్క్వాడ్, సిబ్బందికి ఫోన్లను అందుబాటులో లేకుండా చూడనున్నారు. రూల్స్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్ష కేంద్రం నుంచి ప్రశ్న పత్రాలు బయటికి వెళ్లకుండా, మాస్ కాపీయింగ్ జరుగకుండా కట్టుదిట్టంగా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. గత ఏడాది జరిగిన ఘటనల నేపథ్యంలో ఈసారి పక్కాగా పరీక్షలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 18 నుంచి ఎప్రిల్ 2 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్నాయి. 5.80 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ ఆదేశాలు జారీ చేశారు. పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ క్రమంలో మార్చి 18 నుంచి పదోతరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. గతేడాది వాట్సాప్‌లో ప్రశ్నపత్రాలు హల్‌చల్ చేసిన నేపథ్యంలో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి.

మిగతా 2లో..

# టి-సేఫ్ యాప్ ప్రారంభం

## ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి12: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం టి-సేఫ్ యాప్ ను ప్రారంభించారు. మహిళల ప్రయాణ భద్రత కోసం ఈ యాప్ ను రూపొందించారు. టి-సేఫ్ ద్వారా మహిళల భద్రత కోసం ప్రయాణ పర్యవేక్షణ సేవలను పోలీసుశాఖ అందిస్తుంది.



కాగా.. అన్ని రకాల మొబైల్‌ఫోన్‌లకు అనుకూలంగా ఉండేలా ఈ యాప్ ను తయారు చేశారు. సచివాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. యాప్.. ఒంటరిగా ఉన్నప్పుడు, ప్రయాణం చేసినప్పుడు ఏవైనా అనుకోని సంఘటనలు సంభవించితే పోలీసుల నుంచి

మిగతా 2లో..

# ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత చాలా ఉంది..!

## పాఠశాలల్లో టీచర్ల కొరత లేకుండా చేయాలి

## రాజ్యసభ బీజేపీ ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్,మార్చి12: రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్ల కొరత చాలా ఉందని రాజ్యసభ ఎంపీ డా.కె లక్ష్మణ్ అన్నారు. ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో నిధులతో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో లక్ష్మణ్ పాల్గొని.. గాంధీ నగర్ డివిజన్ లోని అశోక్ నగర్ రోడ్ నంబర్ 4 లో కాలని వాసుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం అశోక్ నగర్ కమ్యూనిటీ హాల్ లో, అడిక్మెట్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో నూతన ఫర్నీచర్, ఆర్వో వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద వారి అభివృద్ధి తో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రధాని మోడీ స్ఫూర్తి అన్నారు. ప్రధాని మోడీ స్ఫూర్తితో ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సంస్థల యొక్క సౌజన్యంతో ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఇందులో భాగంగానే పలు కాలనీల్లో



మిగతా 2లో..

# పోలీస్ శిక్షణ కేంద్రంలో స్క్రాప్ వేలంపాట

– జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి



వికారాబాద్ ప్రతినిధి మార్చి 12 (ప్రజా జ్యోతి): ఈనెల 18న వికారాబాద్ జిల్లా లోని పోలీస్ శిక్షణ కేంద్రం లో పనికిరాని, పాత, చెడిపోయిన, సర్వీస్ అయి-పోయిన వస్తువులను పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆధ్వర్యంలో వేలంపాట వేయడం జరుగుతుందని ఎస్ పి ఎన్.కోటిరెడ్డి తెలిపారు. వేలంపాట లో పాల్గొనాలనుకొనేవారు మార్చి 18న ఉదయం 10.30 గంటలకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం (డిటిసి)లో హాజరు కావాలన్నారు. ఏదైనా సమాచారం కొరకు సంప్రదించుటకు జిల్లా అదనపు ఎస్పీ యు. రవీందర్ రెడ్డి, సెల్ నెంబర్ 8712670012 నెంబర్ కు గాని లేదా ఏ ఆర్ డి ఎస్ పి వీరేషం సెల్ నెంబర్ 8712670019 కు గాని ఆర్ఐ అంజాత్ పాషా సెల్ నెంబర్ 8712670028 కు గాని సంప్రదించాలని తెలిపారు.

## ఏఎన్ఎంల పెండింగ్ వేతనాలు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

– శాసనసభ స్పీకర్ వికారాబాద్ క్యాంపు కార్యాలయం నిరసన



వికారాబాద్ ప్రతినిధి మార్చి12(ప్రజా జ్యోతి): మెడికల్ అండ్ హెల్త్ లో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు 4 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని మంగళవారం శాసనసభ స్పీకర్ నియోజకవర్గం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. యునైటెడ్ మెడికల్ , ఎంప్లాయిస్ యూనియన్ ఏఎన్ఎం ల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లీలావతి లలిత వెంకటమ్మ రజియా సుహాసిని లు మాట్లాడుతూ... గత 4 నెలల వేతనాలు ఇవ్వాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు అమలు చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రమాద బీమా హెల్త్ కార్డు సౌకర్యం కల్పించాలని పని భారం తగ్గించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఇందులో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్ పెంచి రెగ్యులర్ జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త యూనియన్ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ క్యాంపు కార్యాలయం వికారాబాద్ లో ఆఫీసులో మెమోరాండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి జిల్లా అధ్యక్షుడు ఆర్ మహిపాల్, ఏఎన్ఎం ల యూనియన్ నాయకులు సుహాసిని వెంకటమ్మ రజియా బేగం భారతి కర్షశీల్ చంద్రకసుజాత రాములమ్మ సులోచన శ్రీలత జగదీశ్వరి లక్ష్మి రజియా పుష్పత తదితరులు లు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య



ధారూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి) భర్త వేధింపులు భరించలేక ఓ వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళ వారం చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామానికి చెందిన బేగరి శివకుమార్ కు పగిడియాల్ గ్రామం యాలాల్ మండలంకు చెందిన బేగరి తుల్జమ్మ వయసు 32 సంవత్సరాలు 2015 లో శివకుమార్ తో వివాహం జరిగింది శివకుమార్ మద్యానికి బానిసై ప్రతిరోజు భార్యను నాన్న బూతు మాటలు తిడుతూ మానసిక సంక్షోభానికి గురి చేస్తూ ఉండేవాడు తేది 10.03.2024 అధివారం నాడు చీమల మందు త్రాగడంతో గమనించిన భర్త చికిత్స నిమిత్తం హైదరాబాదులోని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించగా మంగళవారం ఉదయం రెండు గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందింది మృతురాలి అక్క బేగరి యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



ధారూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం నాడు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.ఉదయ్ కుమార్ మాట్లాడుతూ........ రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు.10వ తరగతిలో 10 జిపిఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేస్తానని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎల్ఎఫ్ఎం ప్రధానోపాధ్యాయులు ప్రభులింగం, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు యాదగిరి,లాలయ్య, విష్ణువర్ధన్, శ్రీనివాస్, దామోదర్, శ్రీనివాస్, గౌరీ శంకర్, వెంకటేశం, అత్రు బేగం, శాంతమ్మ, రవికుమార్ నిర్మల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోట్‌పల్లి ప్రాజెక్ట్ రైట్ కెనాల్ మరమతులకు నివేదికలు

– వికారాబాద్ డిప్యూటీ ఈఇ భాస్కర్ గౌడ్



ధారూర్ మార్చి 12 (ప్రజా జ్యోతి) పంట కాలువలు సక్రమంగా లేకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారని పై అధికారుల సూచన మేరకు నివేదిక తయారు చేసి పై అధికారులకు సమర్పించనున్నట్లు వికారాబాద్ ఇరిగేషన్ శాఖ ఈ ఇ భాస్కర్ గౌడ్ అన్నారు. మండల పరిధిలోని రుద్రారం నాగసముందర్ గ్రామాల మధ్యలో ఉన్న కోట్ పల్లి ప్రాజెక్ట్ రైట్ కెనాల్ ను మంగళవారం నాడు పాడైన గోడలను తెగిపోయిన కాలువ గండిలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రాజెక్ లో నీరు పుష్కలంగా లభ్యత ఉన్న నిర్వహణ సరిగా లేకపోవడంతో పంటలకు నీరు అందడం లేదని గ్రహించిన పై అధికారుల సూచన మేరకు కాలువలను పరిశీలించి మరమ్మతుల కోసం నివేదికను తయారుచేసి అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మాధురి లత ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిల్డ్రన్స్ పార్క్‌ను ప్రారంభించిన రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి, మార్చ్ 12 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆరంభ టౌన్షిప్ లో నూతనంగా ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్క్ ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...పిల్లల మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. అలాగే టౌన్షిప్ వాసులకు యోగా నిర్వహించేందుకు ఈ పార్క్ ఉపయోగపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరంభ టౌన్షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీంద్ర రాథోడ్,మధుసూదన్ రెడ్డి, భిక్షపతి,రెహానా బేగం,రాజేష్, దాసరి సరిత, గోపాల్ యాదవ్,రవి యాదవ్,కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, నాగరాజు, కుటుంబరావు, అరుణ శ్రీ, చూడామని, హాసిని, రామారావు, నయిముద్దీన్, మునీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



కొత్తూరు మార్చి 12 (ప్రజా జ్యోతి) గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కొత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో నాట్కో జంక్షన్ సమీపంలో ఒక వ్యక్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అతని తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు బిక్షపతి(67) రాళ్ల గూడా గ్రామం శంషాబాద్ మండల నివాసి అని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నర్సింహా రావు తెలిపారు.

## సి-సెక్షన్ రేట్లు హేతుబద్ధీకరించడానికి సి-సేఫ్ శిక్షణ



హైదరాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి) : ప్రసూతి, నవజాత శిశువుల ఫలితాలను మెరుగుపరచడానికి ఏపీ ప్రభుత్వం, ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, యూనివర్సిటీ ఆఫ్ బర్మింగ్‌హామ్(యూకే), యూనిసెఫ్ తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సి-సెక్షన్ రేట్లను హేతుబద్ధీకరించడానికి సి-సేఫ్ శిక్షణను ప్రారంభించిందని ఫెర్నాండెజ్ ఫౌండేషన్ మిడ్‌వైఫరీ సర్వీసెస్ డైరెక్టర్ ఇందర్‌జీత్ కౌర్ నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణ జిల్లా హాస్పిటల్ తెనాలిలో ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రారంభోత్సవానికి అదనపు డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, ఫ్యామిలీ ప్లానింగ్ స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, స్టేట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మెటర్నల్ హెల్త్ డాక్టర్ శిరీష, యూనిసెఫ్ స్టేట్ మెటర్నల్ హెల్త్ కన్సల్టెంట్ నాగేంద్ర, సి-సేఫ్ ట్రయల్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ షకీలా తంగరతీనం హాజరయ్యారు.

# సీలింగ్ భూమి అన్యాకరాంతం పై అధికారుల చర్యలు

– పిఓటి చట్టం ప్రకారం చర్యలు మొదలు

– సీలింగ్ భూమి చుట్టూ నిర్మించిన ప్రహరీ కూల్చివేత

**నందిగామ, మార్చి 12 (ప్రజాజ్యోతి):** నందిగామ మండల కేంద్రం సమీపంలో సర్వేనెంబర్ 621/3 లోగల 1 ఎకరా 27 గుంటల సీలింగ్ పట్టా భూమిని అన్యాక్రాంతం చేసి తప్పుడు పద్ధతుల్లో రికార్డుల్లో మార్పులు చేర్పులు చేసి భూమి అనుభవిస్తున్న వర్కల శ్రీదేవి వ్యవహారంపై స్థానిక అధికారులు స్పందించారు. నిన్న నోటీసులు జారీ చేస్తామని చెప్పిన తాహాసిల్దార్ రాజేశ్వర్ మంగళవారం ఉదయం రెవిన్యూ అధికారుల చర్యలతో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. చుట్టూ నిర్మించిన ప్రహరీని మొత్తం కూల్చివేశారు. ఈ వ్యవహారం పై నేడు తెలుగు దినపత్రిక కథనాలను ప్రచురించింది. మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# అవినీతికి కొత్త దారులు కనిపెట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ

– ప్రధాని మోడీ మెప్పు కోసమే జేబు సంస్థగా మారిన ఎస్బిఐ

– ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలి

– మోడీ ప్రభుత్వ ఒత్తిడులతోనే గడువు కోరిన ఎస్బిఐ



**యాచారం, మార్చి 12 (ప్రజాజ్యోతి):** సుప్రీంకోర్టు తీర్పును పెడచెవిన పెడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మెప్పుకోసం ఎస్బిఐ బ్యాంకులు ప్రధాన జేబు సంస్థగా మారిపోయయాని రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జాన్ వెస్లీ అన్నారు. మండల పరిధిలోని నక్కర్త మేడిపల్లిలో మంగళవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాన్ వెస్లీ మాట్లాడుతూ.. బిజెపి కేంద్ర ప్రభుత్వం అవినీతికి కొత్త మార్గం కనిపెట్టిందని ఎలక్షన్ కమిషన్ లెక్కల ప్రకారం 2018 నుండి ఇప్పటివరకు 30 విడతల్లో 28 వేల ఎన్నికల బాండ్లను ఎస్బిఐ విక్రయించిందని వాటి విలువ సుమారు 16 వేల కోట్ల పైన నే ఉంటుందని అందులో బిజెపి పార్టీ 10,122 కోట్ల రూపాయలను అందుకుందని ఇది అవినీతి కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల వివరాలకు సుప్రీంకోర్టు మూడు వారాల గడువు ఇచ్చినా నేటికీ ఇవ్వలేకపోయిందంటే నమ్మశక్యంగా లేదని మోడీ ప్రభుత్వం తీసుకువస్తున్న ఒత్తిళ్ళ కారణంగానే ఎస్బిఐ జూన్ 30 వరకు గడువు కోరిందని అన్నారు. వివరాలు బహిర్గతం అయితే దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ, ప్రధాని మోడీ అవినీతి బాగోతం బయటపడుతుందని తద్వారా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇబ్బందులకు గురవుతామని భావించి ఎన్నికలు పూర్తయ్యేవరకు వివరాలు వెల్లడించకుండా ఎస్బిఐ మీద ఒత్తిడి తెస్తున్నారని విమర్శించారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని ఎన్నికల బాండ్ల వివరాలను ఎస్బిఐ అందజేసేలా చర్యలు చేపట్టాలని కోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్బిఐ చైర్మన్ ను అరెస్టు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాడిగళ్ళ భాస్కర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పగడాల యాదయ్య, బోడ సామేల్, జగదీష్, జిల్లా కమిటీ సభ్యులు ఆలంపల్లి నర్సింహా, జగన్, కిషన్, రవికుమార్, ఈ, నర్సింహా, శ్యాంసుందర్, గోరింకల నర్సింహ, పి. అంజయ్య, మండల కమిటీ సభ్యులు పి. బ్రహ్మయ్య, చందు నాయక్, ఎ, జంగయ్య, యం.జే, వినోద్ కుమార్, మల్లేష్, ఫిరాటి వెంకటయ్య, పెద్దయ్య, కావలి జగన్, లాజర్. గ్రామ శాఖకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివ శంకర్ జన్మదిన వేడుకలు..!

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ, మార్చి 12(ప్రజాజ్యోతి):** నందిగామ మండలం చెగూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల శివ శంకర్ జన్మదినం సందర్భంగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, శ్రీను, జంగారి రాములు, శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు

**(ప్రజా జ్యోతి మార్చ్12 తలకొండపల్లి)** తలకొండపల్లి మండలం చౌదర్పల్లి గ్రామానికి చెందిన వడ్డే మార్ల ప్రభు మంగళవారం తెల్లవారుజామున అకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.అతి చిన్న వయసులో మ-రణించడం వల్ల ప్రభు కుటుంబం తీవ్రమైన ఆవేదనకు గురయ్యారు. ప్రభు మృతితో గ్రామ ప్రజలంతా కన్నీటి పర్యంతమయ్యారు. ప్రభువు మృతి విషయం తెలుసుకున్న జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు బాధిత కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహకారంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జై శ్రీరామ్ సేవా సమితి సభ్యులు వడ్లం సత్యం చారి, మల్లేష్ కూరాకుల, రాఘవేందర్, రమేష్, శ్రీను, గణేష్, రాములు, చంద్రయ్య, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్ళను అరెస్టు చేసిన పోలీసులు

– 70 వేల నగదు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం



**యాచారం, మార్చి 12 (ప్రజాజ్యోతి):** పేకాటరాయు-ళ్లపై ఎస్ఓటి పోలీసులు దాడి చేసి నగదు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న వారిని పోలీసులు పక్క సమాచారంతో పట్టుకొని యాచారం పోలీసులకు అప్పగించినట్లు మంగళవారం సిఐ శంకర్ కుమార్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక సాయి శరణం గార్డెన్స్ వెనకాల పేకాట ఆడుతున్న 9 మందిని అరెస్టు చేశామని పేర్కొన్నారు. తుర్కయంజాల్ కు చెందిన దుద్దుకూరి మహేష్ ఎ –1గా, ఇబ్రహీంపట్నం కు చెందిన ముత్యాల రాజు ఎ –2గా, మేడిపల్లికి చెందిన పబ్బతి శ్రీమంత్ ఎ –3గా, చర్ల పటేల్ గూడ కు చెందిన పంది మైసయ్య ను ఎ –4గా, యాచారం కు చెందిన ముదిరెడ్డి కొండల్ రెడ్డి ఎ –5గా, ఇబ్రహీంపట్నం కు చెందిన జక్క కరుణాకర్ రెడ్డి ఎ –6గా, యాచారం కు చెందిన కామినేని నారాయణ ఎ –7గా, మొండిగౌరెల్లికి చెందిన కొలన్ శివకుమార్ రెడ్డి ఎ –8గా, మొండిగౌరెల్లికి చెందిన గుర్రం రంజిత్ రెడ్డి ఎ –9గాను అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వీరందరి వద్ద నుంచి రూ. 77,130 లు, 9 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత

**(ప్రజా జ్యోతి మార్చు12 తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధి వీరన్న పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీరబొమ్మ అంజయ్య అనే వ్యక్తి తన కిరాణం షాపులో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం అమ్ముతున్నాడు అనే సమాచారం రాగా తలకొండపల్లి ఎస్సై ఉత్తరువుల మేరకు మంగళవారం రోజు పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా,అక్కడ పెద్ద ఎత్తున మద్యం పట్టివేత అట్టి షాపు యజమానిని పోలీసు వారు విచారించి,పర్మిషన్ లేని బెల్టు షాపుల వల్ల ప్రజలకు చాలా ఇబ్బంది కలుగుతుందని ఎలక్షన్ సమీపిస్తుండడంతో అక్రమంగా మద్యం అమ్మే వారిపైచర్యలు తప్పవని తెలిపారు.అనంతరం ఇద్దరు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, అట్టి మద్యాన్ని స్వాదినం చేసుకొని,మద్యాన్ని మరియు అట్టి వ్యక్తిని పోలీసు స్టేషన్ కు తరలించగా కేసు నమోదు చేశారు అని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఖబడ్దార్

– అక్రమ నిర్మాణాల కూల్చివేసిన తహసీల్దార్ కె గౌతమ్ కుమార్







**మొయినాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి):** ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే ఖబడ్దార్ అని తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ హెచ్చరించారు. కబ్జాదారులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్ నగర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని హైదరాబాద్ ప్రధాన రోడ్డుకి ఆనుకొని ఉన్న కోట్ల విలువైన ప్రభుత్వ భూమి సర్వే నెం.151 విస్తీర్ణం 3–25 ఎకరాలలో వెలిసిన అక్రమ నిర్మాణాలను, భూమి చుట్టూ వేస్తున్న అక్రమ ఫెన్సింగ్ ను జేసీబితో మొయినాబాద్ పోలీసుల సహాయంతో రెవెన్యూ అధికారులు మంగళవారం కూల్చివేశారు. ఆ భూమిని ఆక్రమణదారుల నుండి స్వాధీనం చేసుకొని ప్రభుత్వ సూచిక బోర్డును ఏర్పాటు చేసారు. ఈ విషయంపై ఈ భూమిని గతంలో కబ్జా చేయుటకు ప్రయత్నించిన కిషన్, ఐలేష్ తదితరులపై రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు మొయినాబాద్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విధితమే. అనంతరం చిల్కూర్ గ్రామ పరిధిలోని సర్వే నెం 277లోని ఒక ఎకరం ఆరు గుంటల ప్రభుత్వ భూమిని పరిశీలించి అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ సిబ్బందిని ఆదేశించారు. కొత్తగా నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని సర్వే చేసి ప్రభుత్వ భూమిలోకి ప్రవేశించిన పాక్షిక నిర్మాణాన్ని తొలగించారు. అనంతరం మరో కబ్జా జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తుండగా ఒక్కసారిగా కబ్జాదారులు అధికారులను దూషస్తూ అడ్డుకునే ప్రయత్నం చేసారు. అనుమతి లేకుండా కొత్తగా సెల్లార్ తవ్వి భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. ఆ సమయంలో గ్రామస్తులు,పత్రికా విలేకరులు వచ్చి ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ ప్రశ్నించిన అధికారులను దూశించడం ఏంటని నిలదీయగా కబ్జాదారులు వెనక్కి తగ్గారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ, అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ ఆ అక్రమాలను తొలగించడానికి వెళ్లిన అధికారుల విధులకు అడ్డుపడితే ఎంత పెద్దవారైనా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ తో పాటు మండల గిర్దావర్లు రోషిన్ రోజా, చంద్ర మోహన్,సర్వేయర్ రవీందర్ రెడ్డి,రెవెన్యూ సిబ్బంది భాస్కర్, బాలకృష్ణ, మహేందర్, భరత్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటన కోసం భారీ బందోబస్తు: జిల్లా ఎస్పీ



**ఆత్మకూర్ ప్రజా జ్యోతి మార్చి 12** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలో నేడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జిల్లా ఎస్పీ యోగేష్ స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సభ స్థానాన్ని పరిశీలించారు. మంత్రులు దిగే హెలిపాడ్ స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. మంత్రులు సంఘం బండ రిజర్వాయర్ వద్ద ఉన్న 4 00 మీటర్ల బండను తొలగించేందుకు ఆదేశాలు ఇస్తారని అనంతరం ప్రజా దీవెన సభలో పాల్గొంటారని ఈ నేపథ్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐఎస్ఐలు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతో అంధకారంలో కొంకలోని పల్లి: సిపిఐ



**ఆత్మకూర్ ప్రజా జ్యోతి మార్చి 12** అధికారుల నిర్లక్ష్యంతో కొంకలోనిపల్లి లో విద్యుత్ దీపాలు లేక అంధకారం అలముకుందని, పలు సమస్యలు ఉన్నా పట్టించుకోవటం లేదని ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేష్ విమర్శించారు. కొంకలోనిపల్లి లో సమస్యలను పరిశీలించిన అనంతరం వారువిలేకరులతో మాట్లాడారు. ఊళ్లో చీకటి వల్ల దొంగతనాలు జరిగే అవకాశం ఉందన్నారు. దోమల బెడద ఎక్కువైందని ఫాగింగ్ చేయాలన్నారు. మురుగు కాలువల లో బ్లీచింగ్ పౌడర్, సున్నం చల్లడం లేదన్నారు. తాగునీటి ఎద్దడి ఉందన్నారు. గ్రామ కార్యదర్శి పట్టించుకోవడంలేదని, పంచాయతీ స్పెషలాఫీసర్లు కలిసి సమస్యలు విన్నవించేందుకు ఎంపీడీవో ఆఫీస్ కు వెళ్లిన కలవడం లేదని, ఊరికి కూడా సరిగా రావటం లేదన్నారు.వెంటనే సమస్యలు పరిష్కరించాలని లేదంటే గ్రామపంచాయతీ వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు అంజి, వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# అమిత్ షా సభకు బయలుదేరిన బిజెపి నాయకులు



**దేవరకద్ర, మార్చి 12 (ప్రజా జ్యోతి)** కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఎల్బి స్టేడియంలో మంగవారం నిర్వహించే విజయ సంకల్ప సమ్మేళనం సభకు అడ్డాకుల మండలంలోని భారతీయ జనతా పార్టీ బూతు అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గట్టు మల్లేష్, సురేందర్ రెడ్డి, చెన్నగౌడ్, కావలి రాజు, చెన్నకేశవ, సుధాకర్ రెడ్డి, సత్యన్న గౌడ్, రాజు, శ్రీనివాస్, అరవింద్, ధర్మారెడ్డి, శ్రీనివాసులు, సుందరయ్య, అశోక్ రెడ్డి సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టకై ఎమ్మెల్యేకు వినతి



**వనపర్తి ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి):** తెలంగాణ వడ్డెర సంఘం అండ్ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో వడ్డెర్ల సమస్యలు,వనపర్తిలో వడ్డే ఓబన్న విగ్రహం ప్రతిష్టకై మంగళ వారం వనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు.తూడి మేఘ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఇప్పుడు ఎలక్షన్ కోడ్ ఉంది కాబట్టి ఎలక్షన్లు అయిన తర్వాత చర్చించి పరిష్కరించుకుందామని ఎమ్మెల్యే వివరించారు.ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పసుపుల స్వామి, పట్టణ అధ్యక్షులు కుంచపు గోపాల్,నియోజకవర్గం ఉపాధ్యక్షులు రామచంద్రి,మన్యం, వెంకటయ్య, ఆంజనేయులు,వడ్డెర నాయకులు పాల్గొన్నారు.

# అవకాశాలను యువత అంది పుచ్చుకోవాలి

**చిన్నకోడూర్ ,మార్చి12 (ప్రజా జ్యోతి):**సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడు అజ్జు యాదవ్ తన పుట్టిన రోజు సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. మాట్లాడుతూ యువత పట్టుదలతో శ్రమించి ఆశించిన లక్ష్యాలను సాధించాలని సూచించారు.తన రాజకీయ జీవిత ప్రస్థానాన్ని వివరిస్తూ కాలేజీలో విద్యార్థిసంఘం రాజకీయాల్లో,తర్వాత క్రియాశీల రాజకీయాల్లోకివచ్చిన తీరునుచెప్పారు.నిండునూరేళ్ళుఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా క్షేత్రంలో ఎన్నో పదోన్నతులుపొందుతూసమాజానికి సేవలు చేయాలని అన్నారు.యువ నాయకత్వానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రావణ్ కుమార్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# వృధాగా పడి ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఎమ్మెల్యేకు వినతి

– వాల్మీకులను విస్మరించిన నిరంజన్ రెడ్డి – అందుకే ఓటమిపాలు



**వనపర్తి ప్రతినిధి, మార్చి 12(ప్రజా జ్యోతి ):**గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వాల్మీకులు వినతి పత్రం ఇచ్చారు.గత అసెంబ్లీ ఎన్నికల తరుణంలో వాల్మీకుల ఓట్ల కొరకు మళ్లీ మహర్షి విగ్రహం గుర్తుకొచ్చి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహం అని వాల్మీకిల మోసపూరిత భూమి పూజ చేశారు. అగ్రహానికి గురై బీసీలు ఎన్నికల్లో ఓడించి మాజి మంత్రికి గుణపాఠం చెప్పారు.

**వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి**

వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో వృధాగా పడి ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం ఎమ్మెల్యే. మేఘా రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే. మేఘారెడ్డి ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తానే దగ్గరుండి స్వయంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే ఏదైతే వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ ఉందో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు బోయ మురళి, వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు,వాల్మీకి సంఘం జిల్లా నాయకులు నల్లబోతుల రవి నాయుడు, వెంకటేష్ నాయుడు,ఎద్దుల రవి నాయుడు, వాల్మీకి సంఘం పట్టణ కార్యదర్శి మండ్ల రాఘవేంద్ర, సింగోటం నాయుడు,విష్ణు నాయుడు, గణేష్, రవి, వాల్మీకి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జియాగూడలో ఆధార్ నమోదు కేంద్రం

– చిన్నారులు, విద్యార్థుల సహాయార్థం ఏర్పాటు



**హైదరాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులు, బాలబాలికల సహాయార్థం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు జియాగూడ శాంతినగర్ లోని శ్రీశ్లోక స్కూల్లో చిన్నారులు, విద్యార్థుల సహాయార్థం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఆధార్ నమోదు కేంద్రాన్ని శ్రీశ్లోక స్కూల్ ప్రిన్సిపల్ నాగేశ్వర్, వైస్ ప్రిన్సిపల్ అమితలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వర్ మాట్లాడుతూ ఆధార్ కార్డు నేడు భారత పౌరులందరికీ తప్పనిసరి గుర్తింపుకార్డుగా పరిగణించబడుతుందన్నారు. ఈ నేపథ్యంలో చిన్నారి బాలబాలికలకూ ఆధార్ అవసరం ఏర్పడుతోందన్నారు. కానీ ఆధార్ కార్డు నమోదు చేసుకోవడం ప్రజలకు కష్టసాధ్యంగా మారిందన్నారు. వ్యయ ప్రయాసలతో పాటు విలువైన కాలం వృధా అవుతుందన్నారు. దళారుల చేతిలో ఎంతోమంది మోసపోతున్న దాఖలాలు కూడా అనేకం లేకపోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల, తల్లిదండ్రుల సహాయార్థమే తమ స్కూల్లో ఆధార్ ఎన్రోల్ మెంట్ సంస్థ సహాకారంతో తమ స్కూల్లో ప్రత్యేక ఆధార్ నమోదు శిబిరం కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈ శిబిరంలో ఒకరోజు వయస్సు గల శిశువుల నుంచి 5 సంవత్సరాల లోపు బాల బాలికలకూ కూడా ఆధార్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. మిగతా వయస్సుల వారి ఆధార్ కార్డుల్లో తప్పులు సరిచేయించుకునే సదుపాయం కూడా కల్పించడం జరిగిందని వివరించారు. ఈ కేంద్రం మరో ఇరవై రోజుల వరకూ కొనసాగుతుందని, ఏ స్కూల్ విద్యార్థులైనా, ఏ ప్రాంతం పౌరులైనా ఈ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆధార్ ఎన్రోల్మెంట్ సంస్థ ప్రతినిధులు, స్కూల్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మౌలాలి దర్గా ను సందర్శించిన ఎమ్మెల్సీ

# మీర్జా రియాజ్ ఉల్ అఫందీ, గ్రేటర్ కమిషనర్ రోనాల్డ్ రోస్



**మౌలాలి, మార్చి 12, (ప్రజాజ్యోతి):** పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం కావడంతో మంగళవారం గ్రేటర్ లో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక మౌలాలి దర్గా ను మంగళవారం జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎంఐఎం ఎమ్మెల్సీ మీర్జా రియాజ్ ఉల్ అఫందీ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మౌలాలి దర్గా పైకి వెళ్ళేం దుకు వీలుగా నిర్మిస్తున్న ర్యాంప్ పనులను పరిశీ లించారు. గత ఆరు నెలలుగా ఈ ర్యాంప్ నిర్మాణ పనులు నిలిచి పోవడంతో, ఆయా అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. రంజాన్ పండుగ లోగా పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం దర్గా పరిసరాల్లో రంజాన్ సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లును పరిశీలించా రు. స్థానికులకు ఇబ్బంది లు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి సర్కిల్ అధికారులతో పాటు ఎంఐఎం నేతలు ఖాజా పాషా,జావేద్ ఖాన్, యూసఫ్ ఖాన్ స్థానిక మైనారిటీ నాయకులు ఇబ్రహీం, యాకూబ్ అలీ ,స్థానిక ముస్లింలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి


- ఎల్లమ్మ చెరువు ప్రాంతం పరిశీలన
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఎస్టిమేట్
- నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణం పరిశీలన
- మెడికల్ కళాశాల నిర్మాణంకు 30 ఎకరాల భూమి



**హుస్నాబాద్, మార్చి 12 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. ఈ మేరకు ముందుగా హుస్నాబాద్ పట్టణంలో పర్యటించి ఎల్లమ్మ చెరువును పరిశీలించారు. ఎల్లమ్మ చెరువు విస్తీర్ణ%శీ% వివరాలను ఇరిగేషన్ డిఇ రాములు తెలియజేయగా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయుటకు ఎస్టిమేట్ చేయాలని ఇఇ ఇరిగేషన్ రాములు, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డిఇ విద్యాసాగర్ ను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనము-ను, నూతనంగా నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం పరిశీలించారు. ఏయే కోర్సుల్లో విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు, ఎంత మంది విద్యార్థులు ఉన్నారని కళాశాల ప్రిన్సిపాల్ బిక్షపతిని అడిగి తెలుసుకున్నారు. నూతన భవనంలోకి షిఫ్ట్ కావడానికి అవసరమైన ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు తదితర చిన్నచిన్న పెండింగ్ పనులను పూర్తి చేయ-స్తానని తెలిపారు. అనంతరం మెడికల్ కాలేజ్ నిర్మాణానికి హనుమకొండ రూట్ లో గుర్తించిన 30 ఎకరాల భూమిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హుస్నాబాద్ తాసిల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# మర్కూక్ రైతు వేదికలో రైతు నేస్తం

వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం -ఏఓ నాగేందర్ రెడ్డి





**మర్కూక్ మార్చి 12(ప్రజాజ్యోతి )**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన నిర్వహించారు అందులో భాగంగా మర్కుక్ రైతు వేదిక నందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ సుచరిత పండ్ల పరిశోధన స్థానం సంగారెడ్డి మాట్లాడుతూ వేసవికాలంలో మామిడిలో పిందెరాలడం అందుగల కారణాలు వీటి నివారణ చర్యలు గూర్చి అదేవిధంగా మామిడి సాగులో వివిధ రకాల చీడపీడల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా మామిడి సాగులో రాష్ట్రవ్యాప్తంగా రైతులు అడిగిన సందేహాలకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది డాక్టర్ శ్రీనివాస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ జగిత్యాల మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో అధిక ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గూర్చి అదేవిధంగా వరి సాగులో వచ్చే రెండు నెలలపాటు తీసుకోవలసిన నీటి యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. అదేవిధంగా వివిధ ఉష్ణోగ్రత ప్రభావం వల్ల వివిధ పంటల్లో జరిగే ఎటువంటి నష్ట ప్రభావాలను తగ్గించే విధంగా పలు సూచనలను చేస్తూ రైతుల సందేహాలను తీర్చడం జరిగింది సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ఆవశ్యకత గూర్చి డాక్టర్ ప్రగతి కుమారి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో సేంద్రీయ సాగు ఆవశ్యకత అదేవిధంగా సేంద్రియ సాగు పద్ధతిలో చేపట్టవలసిన వివిధ యాజమాన్య పద్ధతుల గూర్చి రైతులకు వివరించడం జరిగింది. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం అని ఈ పద్ధతిని అందరు రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలందు నిర్వహించబడునని రైతులకు సూచించడం జరిగింది అదేవిధంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని ఇట్లాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ గోపి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గూర్చి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించబడుతుందని కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని,రైతాంగానికి ఉపయోగపడే విధంగా వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తల ద్వారా ప్రముఖుల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని కావున రైతులు ఎక్కువ సంఖ్యల్లో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ కలిగిన రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులను కోరారు మర్కుకు రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సు నందు మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి , వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్, విష్ణు వర్ధన్,అశ్విని రైతులు, ఎర్రవల్లి ఎం.పి టి సి , రైతులుసుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ



**చిన్నకోడూర్ ,మార్చి 12(ప్రజా జ్యోతి):** మండల పరిధి రామునిపట్ల జెడ్ .పి . హెచ్. ఎస్ పాఠశాలలో ఎన్ .ఎస్. యు. ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రె .మధు ఆధ్వర్యంలో టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెడ్ .పి. హెచ్. ఎస్. పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ పురస్కరించుకొని.విద్యార్థిని విద్యార్థులు అందరూ చక్కగా పరీక్షలు రాసి పాసై ఉన్నంత చదువులు చదివి పైకి ఎత్తు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, ఉపాధ్యాయులు చంద్రశేఖర శర్మ, బాలకృష్ణారెడ్డి, తిరుపతి వనజ ,ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మేపా రాష్ట్ర ఉపాధ్యక్షుని నియామకం



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి :** ఆదివారం హైదరాబాద్ లో జరిగిన మేపా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో సిద్దిపేట పట్టణానికి చెందిన రాజబోయిన రాజు ముదిరాజ్ ని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం) యూనియన్ కి రాష్ట్ర ఉపాధ్యక్షులు గా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి బోట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్ లు నియామక పత్రం వెంకటేశ్వర్లు కు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు కు ముదిరాజ్ పెద్దలు, ఆయన అభిమానులు కులాలకు,సంఘాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ జాతి అభివృద్ధి ఐక్యత కోసం అందరినీ కలుపుకుని ముందుకు వెళతానని,రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని,అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తాను అని అన్నారు. నియామకానికి కృషి చేసిన సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పిట్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నాయిని కృష్ణ కి కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపికైన చెన్న రాజుకు సన్మానం

**రాయపోల్ మార్చి 12 ప్రజా జ్యోతి** గురుకుల ఉపాధ్యాయుడిగా ఎంపికైన శౌరిపూర్ గ్రామానికి చెందిన కవి,రచయిత, జర్నలిస్టు చెన్న రాజుకు ను డిబిఎఫ్ అధ్వర్యంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్,బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ లు మంగళవారం నాడు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్,శ్రీనివాస్ లు మాట్లాడుతూ పట్టుదలతో చదువుకొని పోటి పరీక్షలో విజేతగా నిలిచి ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు



# విద్య సరైన మార్గానికి దారులు చూపుతుంది

- బియంజెపి బాలుర గురుకుల ప్రిన్సిపాల్ బాబు



**రాయపోల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** విద్య భవిష్యత్తులో సరైన మార్గంలో ప్రయాణించేందుకు దారులు వేస్తుందని మహాత్మ జ్యోతి బాపు పూలే విద్యాలయం లింగరాజు పల్లి ప్రిన్సిపాల్ బాబు అన్నారు. దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో విద్యార్థులకు భారత రాజ్యాంగం గణతంత్ర రాజ్యం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మంగళవారం నాడు బహుమతులను ప్రధానం చేసారు. సందర్భంగా ప్రిన్సిపాల్ బాబు మాట్లాడుతూ విద్య జ్ఞానాన్ని అందిస్తుందన్నారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగం పై అవగహన పెంపొందించు కొవాలన్నారు. అన్ని రకాల అసమానతలను వివక్షలను రద్దు చెసి సమానత్వం భావనను పెంపొందించిందన్నారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, పిఇటి వెంకట్ రెడ్డి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేశారు.



# స్వేచ్ఛ సమానత్వమే భారత రాజ్యంగ లక్ష్యం

## - బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్



**రాయపోల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** దేశ ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం మానవత్వమే భారత రాజ్యాంగ లక్ష్యమని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి .శంకర్ అన్నారు.రాయపోల్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో భారత రాజ్యాంగం పై డిబిఎఫ్ నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కుల,మత,జెండర్,రంగు, ప్రాంతం పేరుతో తేడాలు చూపించవద్దన్నారు.విద్యార్థులు చదువు పై దృష్టి సారించి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం పై అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు,జర్నలిస్టు పుట్ట రాజు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు. రాజ్యాంగ పిఠిక ను ప్రతిజ్ఞ చేశారు

# అమిత్ షా సభకు తరలిన బిజెపి నాయకులు



**రాయపోల్జి మార్చి 12. ప్రజా జ్యోతి** కేంద్ర హెూం శాఖ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యే సోషల్ మీడియా విజయ సంకల్ప సభకు రాయపోల్ మండల విజయవంతం చేయడానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లడం జరుగుతుందని రాజాగారి రాజా గౌడ్ అన్నారు. హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలకు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు మండల ముఖ్య కార్యకర్తలు సమావేశానికి కార్యకర్తలను, నాయకులను సన్నద్ధం చేసి దిశా నిర్దేశం చేయడానికి మండల అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్య నాయకులతో అమిత్ షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశానికి బిజెపి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేస్తూ బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, మాజీ బిజెపి మండల అధ్యక్షులు వెంకట్ గౌడ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షాదుల్లా, మండల ఉపాధ్యక్షులు వెంకట గౌడ్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, స్వామి గౌడ్ మహేష్, బాలకృష్ణ, రాజు, గోపాల్, రాజు, స్వామి, సుఖేందర్ రెడ్డి, కనకయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# - గత కాంగ్రెస్ ప్రభుత్వ అసంతృప్తి పనులు పూర్తి చేస్తాం

## - కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**రాయపోల్ మార్చ్ 12 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న ప్రజాపాలనతోనే గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండలంలోని మంతూర్, అనాజీపూర్, కృష్ణసాగర్, కొత్తపల్లి, రాయ-పోల్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బీఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు 2013 వరకు మిగిలిపోయిన అసంతృప్తి పనులు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం వివక్షతోటి కాంగ్రెస్ హయాంలో చేపట్టిన పనులను పూర్తి చేయకుండా వదిలేయడం జరిగిందని, వాటిని ప్రత్యేక నిధులు, ఉపాధి హామీ నిధులతో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారంటీలలో ఇప్పటికే ఐదు అమలు చేయడం జరుగుతుందని, మిగతావి కూడా అమలు చేసి ప్రజలకు సుపరిపాలన అందిస్తామన్నారు. సిసి రోడ్లు, అసంతృప్తిగా ఉన్న డ్వాక్రా మహిళ భవనాలు పూర్తి చేయడం జరుగుతుందని, మండల కేంద్రంలో కేజీబీవి పాఠశాలకు ప్రహరీ గోడకు 49 లక్షలు రోడ్లు కేటాయించామని, మండలంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వాటికి కూడా శాఖ రోడ్డు భవనాల శాఖ మంత్రి దృష్టి తీసుకెళ్లగా త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే గ్రామాలలో 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తున్నామని మహిళలకు మహాలక్ష్మి పథకాన్ని నేటి నుండే అమలు చేయడం జరుగుతుందన్నారు.9 సంవత్సరాల బీఆర్ఎస్ నియంత పాలనకు చరమగీతం పాడి ప్రజా సంక్షేమ పాలన అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పిటి సుధాకర్, ఉపాధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి కృష్ణ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి యాదగిరి, జీడిపల్లి జనార్ధన్ రెడ్డి, డా చందు,శ్రీను, మల్లేశం,బండారు సతీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దయాకర్,లక్ష్మా రెడ్డి, కిష్టా రెడ్డి, రాజిరెడ్డి, ముత్యంరెడ్డి, దుర్గాప్రసాద్, కరుణాకర్, శ్రీనివాస్ రెడ్డి,తిరుపతి రెడ్డి, శశికాంత్, చెరుకు విజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి : సిద్ధిపేట** పట్టణంలో కెసిఆర్ కాలనీ కి చెందిన చంద్రకళ అనే మహిళ గత పది రోజుల క్రితం క్యాన్సర్ వ్యాధితో మ-రణించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ బాధిత కుటుంబానికి క్వింటాల్ బియ్యం మరియు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

# తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్



**హైదరాబాద్,కిరణాలు మార్చి 12 :** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జెయు)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మెరుగు చంద్రమోహన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఎన్ యుజెఐ) జాతీయ ఉపాధ్యక్షులు నారగాని పురుషోత్తం అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తోకల అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శిగా కొమ్మల వాసు కుమార్, కోశాధికారిగా పాపని నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ కు అనుబంధంగా ఇందిరాగాంధీ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అదే విధంగా ఇప్పటి వరకు ఉన్న 18 జిల్లాల కార్యవర్గాలకు తోడు మిగిలిన 15 జిల్లాలలో మహాసభలు నిర్వహించి కమిటీలను ఎన్నుకోవాలని తీర్మానించారు. అదే విధంగా జిల్లా మహాసభల అనంతరం రాష్ట్ర మహాసభ నిర్వహించి పూర్తిస్థాయి కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని తీర్మానించారు. వివిధ రాజకీయ పార్టీలకు అనుబంధంగా ఉన్న మీడియా సంస్థలకు ప్రభుత్వపరంగా అడ్వర్ టైజ్ మెంట్లు నిషేధించాలని తీర్మానించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర కార్యవర్గం చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది. చంద్రమోహన్ ఎన్నికపై హర్షం గత మూడు దశాబ్దాలకుపైగా వివిధ పత్రికలతో పాటు జర్నలిస్టు సమస్యలపై పలు పోరాటాలు నిర్వహిస్తున్న మెరుగు చంద్రమోహన్ ను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోవటం పట్ల టీఎస్ జెయు మేడ్చల్ జిల్లా నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, చాప రవీందర్, దూసరి రవీందర్ గౌడ్, ఆంజనేయులు, సదానందం, బూర శ్రీధర్, విష్ణు మోహన్ తదితరులు హర్షం ప్రకటించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

# సిసిరోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 12** మండల పరిధిలోని మహమ్మద్ నగర్ గ్రామపంచాయతీకి ఎన్ఆర్ఈజీఎస్ నిధులలో భాగంగా సిసి రోడ్ల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు మంజూరు కావడంతో మంగళవారం రోజున గ్రామంలోని హనుమాన్ టెంపుల్ నుండి బాన్సువాడ లక్ష్మారెడ్డి ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయుటకు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బురిగారి రఘు ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మాజీ ఉ పసర్పంచ్ ఫారూఖ్ బాలా గౌడ్ కృష్ణ కుతుబుద్దీన్ గాండ్ల నర్సింలు జహంగీర్ విట్టల్ పెంటయ్య బెస్త కృష్ణ ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్ గ్రామ ప్రముఖులు ఉన్నారు

# వియత్నాం మార్బుల్‌తో సాయినాధుని, దత్తాత్రేయ స్వామి విగ్రహాలు

– శిరిడి సంస్థాన్ విశ్రాంత పండితులు శ్రీ మారిల్ల మోహన్ రావు

– శాస్త్రుల వెంకటేశ్వర శర్మ

– గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి:** శివంపేట మండలం గూడూరు గ్రామ శివారు ప్రాంతంలో జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ పౌండర్,చైర్మన్ గా గురు పీఠం ట్రస్ట్ ఏర్పాటు చేసి నిర్మిస్తున్న శ్రీ సాయినాధుని,దత్తాత్రేయ స్వామి,దేవాలయాలలో ప్రతిష్టించే విగ్రహాలను, ంగళవారం జైపూర్ లోని ముఖేష్ భరద్వాజ్ శిల్పకళా షోరూం మరియు ఫ్యాక్టరీని శ్రీ శాశ్వత వెంకటేశ్వర శర్మ,శ్రీ గురు పీఠం మేనేజింగ్ ట్రస్టీ,శ్రీ జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ శ్రీ ధర్మాత్,శిరిడి సంస్థాన్ విశ్రాంత పండితులు,శ్రీ మారిల్ల మోహన్ రావు,సాయి దర్బార్ మేనేజింగ్, రాజేందర్ రెడ్డి తో కలిసి సందర్శించి శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం,శ్రీపాద వల్లభులు,శ్రీ నృసింహ సరస్వతి,శ్రీ మాణిక్య ప్రభు,శ్రీ అక్కల్కోట సమర్ధ స్వామినాథ,శ్రీ షిరిడి సాయిబాబ విగ్రహాలను పరిశీలించి వారి నైపుణ్యతను వాళ్ల వంశపరంగాపరంగా వస్తున్న నైపుణ్యతను పరిశీలించిన తర్వాత ప్రపంచంలోనే అత్యుత్తమమైన వియత్నాం మార్బుల్ లతో చేయుటకు,ఆగస్టు మొదటి వారంలో విగ్రహాలు శ్రీ గురు పీఠం దేవాలయానికి చేర్చబడడానికి ఆర్డర్ ఇవ్వడమైనది విలేకరుల సమావేశంలో తెలిపారు,దత్తాత్రేయ స్వామి విగ్రహం ఆరడుగులు, దత్తాత్రేయ స్వామి వెనుక ఉండే గోమాత నాలుగడుగులు ముందు ఉండే వేదమాతలు ప్రస్తుతం శ్రీ గురు పీఠం బాలాలయంలో ఉన్న విగ్రహాలని పోలి ఉంటాయి అని,శ్రీపాద వల్లభలు నరసింహ సరస్వతి మాణిక్య ప్రభువు, అక్కల్కోట స్వామి,విగ్రహాలు మూడు అడుగుల ఎత్తులో ఒకే రకమైన వియత్నాం మార్బుల్ తో చేయబడుతాయి అన్నారు,శ్రీ షిరిడి సాయిబాబా



విగ్రహం ఐదు అడుగుల 9 ఇంచులతో షిరిడి లో ఉన్న శ్రీ సాయినాధుని విగ్రహాన్ని పోలి ఉంటుంది ఏలాంటి తేడా ఉండదు.ఒకే రకమైన వియత్నా మార్బుల్ తో శిల్పులు తయారు చేస్తారు.వివిధ విగ్రహాలకు వివిధ రకాల రేట్లు నిర్ణయించబడినవి తెలిపారు,భక్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ముందుకు వచ్చి వారికి ఇష్టమైన విగ్రహానికి విరాళాలు అందించవలసిందిగా శ్రీ గురు పీఠం చాటబుల్ ట్రస్ట్ తరఫునుండి కోరుతున్నాం అన్నారు,ఇప్పటివరకు విరాళాలు ఇచ్చిన ఇకముందు విరాళాలు ఇవ్వబోయే దాతలు అందరి పేర్లు ప్రకటించడంతో పాటు శిలా పల్కంపై శ్రీ గురు పీఠం ఎంట్రన్స్ లో వేయబడుతుంది విలేకరుల సమావేశంలో తెలిపారు,

# గుర్తింపు లేని నర్సింగ్ హోమ్ సీజ్



**కొడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 12** మండల కేంద్రమైన కౌడిపల్లి లో గత కొన్ని సంవత్సరాలుగా ఎలాంటి రిజిస్ట్రేషన్ గుర్తింపు లేకుండా డాక్టర్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న నర్సింగ్ హోమ్ ని మంగళవారం రోజున సాయంత్రం జిల్లా ఉప వైద్యాధికారి విజయనిర్మల సీజ్ చేశారు ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకుండా పర్మిషన్ రిజిస్ట్రేషన్ లేకుండా నర్సింగ్ హోమ్ నడుపుతుండడంతో సీజ్ చేయడం జరిగిందని విజయనిర్మల తెలిపారు ఈ కార్యక్రమంలో కౌడిపల్లి డాక్టర్ ప్రవీణ్ జిల్లా వైద్య సిబ్బంది కృష్ణవేణి విజయేందర్ ఎస్సై రంజిత్ రెడ్డి తదితరులున్నారు.

# జర్నలిస్టులందరికీ త్వరలో ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు

– టియుడబ్లుజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి



**జహీరాబాద్, మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో సంగారెడ్డి జిల్లా తో పాటు రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరవు తాయని టియు డబ్ల్యూ జే (ఐ జెయు) సంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షుడు బండారు యాదగిరి తెలిపారు. హైదరాబాదులోని రాష్ట్ర యూనియన్ కార్యాలయంలో మంగళ వారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మీడియా అకాడమీ చైర్మన్ హాజర య్యారని సంగారెడ్డి జిల్లా శాఖ తరఫున ఆయనను అభినందించా మని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యల మీ ఇంటి పై సంపూర్ణ అవగాహన ఉందని అన్నారు. శ్రీనివాసరెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు ఈ విషయాలపై చర్చ జరిగిందని అన్నారు. త్వరలో జిల్లాల వారీగా తలాల సమాచారాన్ని సేకరించడంతో పాటు అర్హుల అందరి వివరాలను తెప్పించుకొని ఇట్ల స్థలాలను అంద జేస్తామని హామీ ఇచ్చారు. ఆ ప్రకారం జర్నలిస్టుల ఇంటి స్థలం వీలైనంత త్వరగా పరిష్కారం అవుతుందని చెప్పారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇంట్లో కూడా మంజూరు అవుతాయని వెల్లడించారు. దీనితోపాటు గతంలో లాగా హెల్త్ కార్డులను ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం మంజూరు చేస్తామని వివరించారు. ప్రభుత్వము వద్ద నిర్దిష్ట ప్రతిపాదనలు చేయడం ద్వారా ఎత్తు కార్డులు ప్రతి ఆసుపత్రిలో ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. తద్వారా ఇంతకాలం ఎదుర్కొంటున్న హెల్త్ కార్డుల సమస్యకు పరిష్కారం త్వరలో లభిస్తుంది అని చెప్పారు. అర్హులందరి కీ హాలిడేషన్ కార్డుల మద్దూరు విషయంలో కూడా ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉండదని అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు కూడా అందుతా యని బండారు యాదగిరి పేర్కొన్నారు. మీడియా అకాడమీ ద్వారా జనరేటర్ త్వరలో శిక్షణ తరగతులు కూడా ఉంటాయని తద్వారా వృత్తి నైపుణ్యాన్ని పెంచుకో వచ్చని తెలిపారు. అంతరాష్ట్ర మీడియా సలహాదారు దేవులపల్లి అమర్ తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు నగనూరి శేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఉన్న కొత్త అధ్యక్షుడు విరాహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి ఎంఏకే ఫైజల్, ఇతర నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పలు గ్రామాలలో సిసి రోడ్ల శంకుస్థాపన





**నారాయణఖేడ్ మార్చ్ 12( ప్రజా జ్యోతి న్యూస్ )** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం చిలపల్లి, ఉతులుర్, శివాయ పల్లి, బూరుగుపల్లి, గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన సిసి రోడ్లను పనులను శకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం పది సంవత్సరాల నుండి పేద ప్రజలను పట్టించుకోలేదని ఆరోపించారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు పథకాలను అమలు చేశామని తెలిపారు. భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి పేదలకు అందిస్తామని తెలిపారు. రానున్న పార్లమెంటు ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచులు సత్యనారాయణ, అంజిరెడ్డి, నర్సింలు, నాయకులు నారా గౌడ్, పెర్మల్ గౌడ్, దాచా సంగమేశ్వర్, దేవేందర్, జైపాల్ గౌడ్, బాను గౌడ్, సోషల్ మీడియా మండల ఇంచార్జ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు....

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం

– ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, మార్చి 12, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు 16 కార్పొరేషన్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపినందుకు కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట సమాచార, రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), దేవాదాయ అటవి శాఖ మంత్రి కొండా సురేఖ లను కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

